తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
పేజీలు : 8



Follow :

# తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శం

మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత



- నేరాల నియంత్రణలో జిల్లా పోలీస్ పని తీరు బాగుంది
- పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి
- రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నేరాల నియంత్రణ, సుపరిపాలనకై సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు కాప్స్ ఫిట్ నెస్ కేంద్రాన్ని, సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో 24 గంటలు పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమ బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఇందులో భాగంగానే ప్రతినెల పోలీసులకు సరుకుల కొనుగోలులో ఆదా చేసేందుకుగాను సబ్సిడీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి పోలీసు తప్పనిసరిగా ఫిట్ నెస్ ని రక్షించుకోవాలన్నారు. పోలీస్ క్యాంటీన్ వల్ల జిల్లాలో సుమారు 1500 మంది పోలీస్ సిబ్బందికి మేలు కలుగుతుందన్నారు.తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శమని, అలాంటి పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.జిల్లాలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసాను మరింత ముందుకు తీసుకెళ్లాలని, శాంతిభద్రతల పరిరక్షణలో కచ్చితంగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,మహిళల పట్ల అసభ్యకరంగా అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.గంజాయి నిర్మూలనకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.నకిలీ విత్తనాల పట్ల చౌకధర దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణా కాకుండా చెక్ పోస్ట్ లను పటిష్టం చేయడమే కాకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ నిర్మాణానికి గాను ప్రభుత్వం ద్వారా

మిగతా 2లో



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు మంగలితాండ గ్రామంలో 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు..

కూసుమంచి మండలంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ, సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**కూసుమంచి,సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్ళలో రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, ఈరోజు అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు .కోటి 63 లక్షల

మిగతా 2లో

# పైరవీలు, పలుకుబడి ఉన్న రైతులకే యూరియా

- నాగినేని ప్రోలు రెడ్డిపాలెం రైతుల ఆరోపణ
- యూరియా లారీని అడ్డగించి ఆందోళనకు దిగిన రైతులు
- సీఈఓ హామీతో ఆందోళన విరమణ



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో యూరియా కొరకు పైరవీలు చేసుకున్న, పలుకుబడి ఉన్న రైతులకే యూరియా ఇస్తున్నారని, సాధారణ రైతులకు మాత్రం స్టాక్ లేదనే సమాధానం చెబుతున్నారని, యూరియా కొరత వెనుక అధికారుల లోప భూయిష్ట విధానం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అత్యవసరమైన యూరియా ఎరువు కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే యూరియా లారీ నాగినేనిప్రోలు రెడ్డిపాలెం రాగానే తమకు ఎరువు సరఫరా అవుతుందని ఆశించిన రైతులు యూరియా తమకు అందకపోవటంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. తాము గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడినా యూరియా అందలేదని, తమ పంటలకు యూరియా వేయాల్సిన సమయం మించి పోతుండడంతో దిక్కుతోచని రైతులు చివరకు గురువారం యూరియా లారీని అడ్డగించి ఆందోళనకు దిగారు. యూరియా కొరత వెనుక అధికారుల లోప భూయిష్ట విధానం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. పైరవీలు చేసుకున్న, పలుకుబడి ఉన్న రైతులకే యూరియా ఇస్తున్నారని, సాధారణ రైతులకు మాత్రం స్టాక్ లేదనే సమాధానం చెబుతున్నారని స్థానిక రైతులు మండిపడుతున్నారు. తమ పంటల సాగుకు కీలకమైన ఈ సమయంలో ఎరువు అందకపోతే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగిన రైతులు నాలుగు గంటల పాటు నిరసన సాగిన అనంతరం అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానిక మండల సహకార సంఘం (పిఏసిఎస్) సీఈవో రైతుల సమస్యను సానుభూతితో ఆలకించారు. యూరియా కొరత నిజమేనని అంగీకరించి, తక్షణమే యూరియా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని

మిగతా 2లో

# నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు సెప్టెంబర్ 25(జనంసాక్షి):** మునుగోడు మండల పరిధి పులిపలుపుల గ్రామానికి చెందిన చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటినారాయణ నూతనంగా నిర్మించుకున్న గృహానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నారాయణ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు.అనంతరం మంత్రివర్యులు ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తాళ్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.పెరికసింగారం గ్రామంలో జూకురి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, సి. డి. సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాల ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరీ వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, బర్మావత్ రవి, ఎండి ఆఫీజ్ ఉద్దీన్, మాదాసు ఉపేందర్, మంకెన వాసు, మారోజు భీష్మా చారి, కంచర్ల పవన్ రెడ్డి, ఆయా గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పైరవీలు, పలుకుబడి ఉన్న రైతులకే యూరియా

రైతులకు హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరికీ కొరత లేకుండా చూస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రైతుకూ యూరియా అందేలా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సీఈవో ఇచ్చిన హామీ తో రైతులు ఆందోళన విరమించి, అడ్డుకున్న లారీని వదిలిపెట్టారు. మొత్తంగా, యూరియా కొరతతో రైతులు చేసిన నిరసన కు అధికారుల హామీతో తాత్కాలికంగా ముగిసింది. మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శం

30 లక్షలు రూపాయలు నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసా ద్వారా మారుమూల గ్రామాల ప్రాంతాల ప్రజల



వద్దకు వెళ్లి ప్రజలకు శాంతి భద్రతలు కల్పిస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 2025 సంవత్సరంలో తగ్గించామని, గంజాయిని అరికట్టడంలో భాగంగా 110 కిలోల గంజాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.సైబర్ నేరాల నియంత్రణ తగ్గిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, అదనపు ఎస్పీలు,డీఎస్పీలు, సిబ్బంది,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి

### ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

### మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రోగ్రాం అధికారి మద్దిలేటి పసుపుల



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** మండలంలోని జాలాల్ పూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్%-%1, యూనిట్%-%2 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రోగ్రాం అధికారి మద్దిలేటి పసుపుల ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజ సేవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ బి. సురేష్ రెడ్డి వాలంటీర్లు చేపట్టవలసిన వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. గ్రామ పెద్ద పాలకొల్లు ఆగయ్య గౌడ్ మాట్లాడుతూ తమ గ్రామంలో శిబిరం నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నవీన్, గ్రామ పెద్దలు గోరంటి వినయ్ రెడ్డి, గోరంటి ప్రదీప్ రెడ్డి, కేసారం సురేందర్ రెడ్డి, నక్క శ్రీనివాస్ రెడ్డి, శాపాక రాజు, గుండ్ల మహేష్, గ్రామ పూర్వ విద్యార్థులు మహంకాళి వంశీ బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కళాశాల తరపున స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ, శివశంకర్ గౌడ్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, రేణుకాదేవి, స్వాతి, చందన, ప్రవీణ్ కుమార్, అలాగే ప్రోగ్రాం ఆఫీసర్స్ జ్యోతి, సాయి వర్ధన్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన బీజేవైఎం నాయకులు

### పోచంపల్లిలో పలు సమస్యలను పరిష్కరించాలని వినతి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25(జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేవైఎం మండల నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల నాయకులు ఉప్పునూతల జగదీశ్ యాదవ్, ఆమనగంటి సురేష్, జిబ్లక్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రసాదం రాజు, ప్రధాన కార్యదర్శి నాగెల్లి బాలస్వామి, కాసం వీరస్వామి యాదవ్, ఆర్ల నరేందర్ యాదవ్, సీనియర్ నాయకులు ఉప్పునూతల శ్రీశైలం యాదవ్, పగడాల లింగస్వామి, చినుకానే శంకరయ్య యాదవ్, ఈరటి శ్రీశైలం యాదవ్, చిలుకూరి స్వామి, చిన్న లచ్చి రామచంద్రం, సిర్పంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రావుల బిక్షం ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి కొండల్ గౌడ్

**గుర్రంపోడు: సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రావుల బిక్షం ఇటీవల ద్విచక్ర వాహనం నుండి పడి ప్రమాదానికి గురి కావడంతో నల్గొండ పట్టణంలోని సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి కొండల్ గౌడ్ గురువారం ఆసుపత్రికి వెళ్లి రావుల బిక్షాన్ని పరామర్శించి,నాణ్యమైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని ఆయన డాక్టర్లకు సూచించడం జరిగింది.



# ఆర్టిఏ కార్యాలయం కోసం స్థల పరిశీలన



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ కార్యాలయం ఏర్పాటు కొరకు గురువారం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఆర్టిఏ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా వానదారులు ఎదురుచూస్తున్న ఆర్టిఏ కార్యాలయం కోసం సుమారు మూడు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. నియోజవర్గంలో ఆర్టిఏ కార్యాలయం ఏర్పాటు అయితే వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన ఫిట్నెస్, కాలుష్య ధ్రువీకరణ పత్రాలు సులువుగా జరుగుతాయని దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు కూడా సుదూర ప్రాంతాలకు వెళ్లే సమస్య తీరుతుందని అన్నారు. స్థల పరిశీలన పూర్తి అయితే ప్రభుత్వ అనుమతులు రాగానే నూతన ఆర్టిఏ కార్యాలయాన్ని త్వరలో నిర్మిస్తామన్నారు. వారివెంట డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి, డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్, ఎంవిఐ కొండయ్య, మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జానకిరాములు, నాయిని మాధవరెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, తేరా సత్యనారాయణ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కొర్ర రామ్ సింగ్, వస్కుల బక్కలయ్య తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుమీద చేసినఅప్పులను తీరుస్తూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 25(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులను తీరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామని మునుగోడు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఊపందుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రక్రియపై,ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు చేరువైన సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు,ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ,నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులాంటి పథకాలు ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు.గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిద్రం చేసిన వైనాన్నీ చక్కదిద్దుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ పనులను ప్రజలమధ్యకు తీసుకెళ్లి గత పాలకులు చేసిన పాపాలకు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నామని,గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వంతో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని వాగ్దానం చేశారు. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు,నాయకులు,ముఖ్యులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను వినియోగంలోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.గురువారం సూర్యాపేట పట్టణంలోని సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.గాలి వెలుతురు రావట్లేదని వ్యాపారస్తులు మార్కెట్ ని వినియోగించటం లేదని, దానికి ప్రత్యామ్నాయంగా గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాట్లు చేసి వ్యాపారస్తులు క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసు కుంటామని అన్నారు.వచ్చే శనివారం మార్కెటింగ్ అధికారులతో, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి మార్కెట్ ను ప్రజలకు ఉపయోగపడే విదంగా చర్యలు తీసుకుంటా మని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ 31 కోట్ల రూపాయలతో నిర్మించిన వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కార్యాలయం రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ఆర్డీఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, మార్కెట్ కార్యదర్శి మహమ్మద్ ఫసియుద్దిన్, మార్కెటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ప్రగతి పథంలో

# ముందుకెళ్తోంది

### బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** పోచంపల్లి అర్బన్ బ్యాంకు ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అన్నారు. గురువారం స్థానిక అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో ఎస్.శ్రీనివాస్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, స్థానిక మాజీ ఎంపీపీలు బడుగు దానయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ కర్నాటి పాండు, డైరెక్టర్లు రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, ఏలే హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

### సీసీ కెమరాలతో ప్రజలకు భద్రత ఎస్పీ శరత్ చంద్ర పవార్

**గుర్రంపోడు, సెప్టెంబర్ 25: (జనంసాక్షి)** సీసీ కెమరాలతో ప్రజలకు భద్రత ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. గురువారం మండలంలోని కొప్పోలు గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమరాలు ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమరాలు ఉపయోగపడతాయని అన్నారు. గ్రామాల్లో యువత, దాతలు సీసీ కెమరాల ఏర్పాటుకు ముందుకురావడం అభినందనీయమని అన్నారు. అంతకు ముందు ఆయన మండలకేంద్రంలోని పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పి. మౌనిక, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ పసుపులేటి మధు, దాతలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి



**హాలియా, సెప్టెంబర్ 25 జనంసాక్షి :** అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి అమ్మ పేరుతో మొక్కలు నా టారు. కార్యక్రమంలో అనుముల అధ్యక్షుడు వనం రామంజి చలమల వెంకట రెడ్డి, అసెంబ్లీ మాజీ కన్వీనర్ పట్నం నాగరాజు జనరల్ సెక్రెటరీ మాజీ మండల అధ్యక్షులు శంకర్, వెంకటేష్, బ్రహ్మం, సతీష్, శంకర్, శ్రీకాంత్, నరేందర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25(జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి మండలం, పట్టణ కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించారు. మంచినీటి సరఫరా, స్మశాన వాటికలు, మినీ ట్యాంక్ బండ్ డెవలప్మెంట్, పార్కుల అభివృద్ధి పై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పోచంపల్లి మున్సిపాలిటీలో ప్రజావసరాల అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రజలకు తగినన్ని కృష్ణా, గోదావరి జలాలు సమర్థవంతంగా సరఫరా చేయాలని, ఆ దిశగా తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. స్మశాన వాటికల కాంట్రాక్టర్లకు సూచనలు చేస్తూ పెండింగ్‌లో ఉన్న స్మశాన వాటిక నిధులను త్వరితగతిన మంజూరు చేస్తానని హామీ ఇస్తూ, పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మెహర్ నగర్ గ్రామంలో రూ.22 లక్షల హెచ్ఎండీఏ నిధులు, రూ.10 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గోసుకొండ గ్రామంలో రూ.40 లక్షల హెచ్ఎండీఏ నిధులు, రూ.10 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్, రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, రూ.25 లక్షల స్కూల్ కిచెన్ షెడ్ నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.20,64,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 57 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డైఈఈ పిహెచ్ బి.మనోహర, డైఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సంధ్యా, హెచ్ఎండీఏ ఏఈ వెంకన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్వేత, పిహెచ్ ఏఈ లోకేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు తడక వెంకటేశ్వర్లు, సామ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నా నియామకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపిన జిల్లా కోర్టు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా. బొల్లెపల్లి కుమార్



**భువనగిరి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నా నియమాకానికి అన్ని విధాలుగా సహకారం అందించిన స్థానిక భువనగిరి శాసనసభ్యులు గౌరవ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని జిల్లా కోర్టు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా. బొల్లెపల్లి కుమార్ తెలిపారు. గురువారం రోజున హైదరాబాద్ లోని శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలబోకె ఇచ్చి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాఖ ద్వారా ఇచ్చిన పదవిని ప్రజలకు సంబంధించిన సమస్యలపైన, చట్టపరంగా కోర్టులో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా, సారధిగా పనిచేయాలని సూచించారని తెలిపారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ గ్రామస్థుల పాదయాత్ర




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (**జనంసాక్షి**)
మండలంలోని కనుముక్కల – భీమన పల్లి గ్రామాల మధ్య డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో కనుముక్కల గ్రామస్థులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు. రోడ్లపై మురుగునీరు చేరి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డ్రైనేజీ సమస్య, రోడ్డు మరమ్మతులు, అలాగే వదిలేసిన బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, వలిగొండ నుండి పోచంపల్లి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు కనుముక్కల మీదుగా వెళ్లాల్సి వస్తోందని, అయితే భీమన్‌పల్లి గ్రామం వద్ద మూడు సంవత్సరాలుగా డ్రైనేజీ నీరు రోడ్డుమీదకు రావడం వల్ల రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని అన్నారు. మురుగునీరు రోడ్డుమీద పడటం వలన దుర్వాసనతో పాటు ప్రయాణికులు గాయాల పాలవుతున్నారని, గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కనుముక్కల నుండి దంతూర్ గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు ధ్వంసమై ప్రమాదకరంగా మారిందని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం, విష్ణు, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నాయకులు కలుకూరి భిక్షపతి, కోట జనార్దన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, మేకల నరసింహ, భూపాల్ రెడ్డి, సామా నర్సిరెడ్డి, పాపి రెడ్డి, నిర్మల, సుకునమ్మ, సుజాత, చుక్క రజినీకాంత్, హర్షవర్ధన్ రెడ్డి, నూకల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్య నాయకులతో సమావేశం



**మర్రిగూడ, సెప్టెంబర్25 (జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఉపందుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు,స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రక్రియ పై మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైన సన్నబియ్యం పంపిణి, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లాంటి పథకాల గురించి ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికి కొన్ని పూర్తిగా నెరవేర్చకపోవడానికి ఉన్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే విదంగా వివరించాలని అన్నారు..ఓ వైపు ఛిద్రం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని, మరో వైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు...గత పాలకులు చేసిన పాపాలకే ఇపుడు ఇబ్బంది పడుతున్నామని, ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు...ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వం తో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని అన్నారు.. గ్రామ స్థాయి లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి అనుసరించాల్సిన అంశాల పై కూలంకషంగా చర్చించారు..ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



# షేక్ బాల సైదా మృతి తీవ్ర విషాదకరం

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల, సెప్టెంబర్ 25(జనంసాక్షి):**
మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు షేక్ బాల సైదా అకాల మరణం తీవ్ర విషాదకరమని మాజీ ఎమ్మెల్యే, కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన షేక్ సైదా గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల సైదా బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి బాల సైదా చేసిన సేవలు మరువలేనివని, వారి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్, మాజీ జడ్పిటిసి కోల ఉపేందర్, ఎల్పి రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మారం సుధాకర్ రెడ్డి, కొప్పు మంగయ్య, లక్ష్మీనారాయణ, కోటేష్, హనుమయ్య తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

# జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**మర్రిగూడ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త,అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మర్రిగూడ మండల శాఖ అధ్యక్షులు పాత్లావత్ రాజేంద్ర నాయక్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ , గ్యార యాదగిరి. మండల ప్రధాన కార్యదర్శి రాకొండ ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహ చారి, స్వామి బూత్ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరణ



**మునగాల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమం కోసం అవసరమయ్యే బోట్ బ్లూటూత్ సౌండ్ సిస్టమ్ ను కొక్కిరేణి గ్రామ పెద్దలు పోటు అశోక్ ప్రశాంతి దంపతులు గురువారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. అన్నపూర్ణకు అందించారు. అనంతరం పోటు అశోక్ దంపతులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్మన్ ధనలక్ష్మి, నిడిగొండ శంబయ్య, హుస్సేన్, శ్రీరాములు, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, స్రవంతి, నాగలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్

**రామన్నపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
మండలంలోని పల్లివాడ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దసరా పండగ సందర్భంగా నూతన వస్త్రాలను మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ దంపతులు సహకారంతో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి నగేష్ మాట్లాడుతూ నిత్యం గ్రామంలో పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు.వస్త్రాలను స్వీకరించిన గ్రామ పంచాయతి కార్మికులు కల్లూరి సైదమ్మ-నగేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు మంద నర్సయ్య, బాషాబోయిన మత్యగిరి, దండిగ సైదులు, బట్టు ఇస్తారమ్మ,పావిరాల అలివేలు, మోత్కుర్ పూలమ్మ, బట్టు మీనయ్య సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మత్యగిరి, మాజీ కార్యదర్శి జానపాల లక్ష్మణ్, బైకాని నర్సింహా, గట్టు నర్సింహా, జానపాల రమేష్,బైకాని స్వామి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం పరిశీలన

**మునగాల, సెప్టెంబర్ 25(జనంసాక్షి):**
మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ ఏఈ కిరణ్, సహాయ సంపత్తి సంజీవ్ లు బుధవారం పరిశీలించారు. ఎండోమెంట్ కి సంబంధించి దేవాలయం నిర్మాణం చేపట్టేందుకు కొలతలు వేశారు. త్వరలో దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, గోపిరెడ్డి రామిరెడ్డి, కృష్ణ ప్రసాద్, సొసైటీ మాజీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, వట్యావుల సైదులు, దేవరం సుధీర్ రెడ్డి, సోమయ్య, బిక్షం, బాలు, జిల్లేపల్లి శీను, బాలకృష్ణ, ఆలయ పూజారి వారణాసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ రెండవ తేదీ గురువారం రోజు విజయదశమి దసరా పండుగ జరుపుకోవాలి కప్పగంతుల నాగరాజ్ శర్మ

**భువనగిరి, సెప్టెంబర్ 25(జనం సాక్షి )**
భు వనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు భువనగిరి బ్రాహ్మణ సేవా సంఘం, బ్రాహ్మణ సేవా సమితి జిల్లా సంఘం తరఫున భువనగిరి పట్టణ ప్రజలు 30వ తేదీ మంగళవారం రోజు సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోగలరు అదేవిధంగా అక్టోబర్ రెండవ తేదీ గురువారం రోజు విజయదశమి దసరా పండుగ జరుపుకోగలరని భువనగిరి పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కప్పగంతుల నాగరాజ్ శర్మ గౌరవాధ్యక్షులు గంగు జగదీశ్వర్ శర్మ, నేరెళ్లపల్లి శ్రీనివాస్ శర్మగారు నేరెళ్లపల్లి మనీ శర్మ, రామగిరి కోటేశ్వర శర్మ మరియు బ్రాహ్మణ సేవా సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు ఆకవరం రమేష్, విశ్వేశ్వరరావ్ పండగలు ఈ తేదీల్లోనే జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది.

## మండల వ్యాప్తంగా గ్రామాల్లో ధ్వంసమైన రోడ్లపై సిపిఎం నిరసన

**రామన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
రామన్నపేట మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు ధ్వంసమై అధ్వానంగా దర్శనమిస్తున్న ఆర్ అండ్ బి రోడ్లను మరమ్మత్తు చేయాలని మండల వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రామన్నపేట టౌన్, కొమ్మాయిగూడెం,పల్లివాడ, కక్కిరేణి,మునిపంపుల గ్రామాల్లో గురువారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ కొమ్మయిగూడెం నుండి పెద్దకాపర్తి, రామన్నపేట నుండి పల్లెపహడ్ వరకు, రామన్నపేట నుండి కక్కిరేణి వరకు రోడ్లన్నీ గుంతల మయంగా మారి ప్రయాణాలు ఇబ్బందికరంగా మారుతున్నాయని, ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడం సరికాదని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. ఈ సమస్యపై ఆర్ అండ్ బి కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్,మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, వేముల సైదులు, శాఖ కార్యదర్శిలు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, పావిరాల మచ్చగిరి, కన్నెబోయిన యాదయ్య, ఎర్ర రవీందర్, కాటమయ్య, జనపాల లక్ష్మణ్, ఆముద ఆంజనేయులు, శానకొండ రాము, గుణగంటి మల్లేశం, బైకాని నరసింహ, జనపాల రమేష్, అంతటి సత్తయ్య,గంజి అశోక్, గట్టు నరసింహ, పొట్లచెర్వు నాగయ్య,యాట విష్ణు తదితరులు పాల్గొన్నారు.





## శిలా పలకల ధ్వంసం పై ఎస్సై రవికి వినతి

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం

**మునుగోడు సెప్టెంబర్ 25(జనంసాక్షి):**
శిలాఫలకల ధ్వంసం పై స్థానిక మునుగోడు ఎస్సై రవికి వినతి.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సిసి రోడ్ల నిర్మాణం పనుల సమయంలో అప్పటి శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శిలాఫలకలు వేసి సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశారని,ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు శిలాపలకలను ధ్వంసం చేశారని వారిపై తగు విచారణ జరిపి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో మునుగోడు ఎస్ఐకి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగొని అంజయ్య గౌడ్,పోలగొని సైదులు గౌడ్,గజ్జల బాలరాజు,ఐతగోని శేఖర్, ఎల్లంకి యాదగిరి,ఈద శరత్ బాబు,దోటి కరుణాకర్,ఐతగోని విజయ్,బేరి గురుపాదం,రొమ్ముల రవి, ఐతరాజుశ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.



## రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదు

మునగాల, సెప్టెంబర్ 25(జనంసాక్షి):
మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో బుధవారం యూరియా కోసం సహకార సంఘం కార్యాలయం దగ్గర రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం వారానికి ఒక్కసారి 200 యూరియా కట్టలు పంపించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని, రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో యూరియాని రైతులకు అందజేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, గ్రామ మాజీ సర్పంచి ఉపసర్పంచి రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, నిడిగొండ సాంబయ్య, ములకలపల్లి సైదులు, దాసరి నరేష్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**హాలియా, సెప్టెంబర్ 25 జనంసాక్షి :**



హాలియా పురపాలక సంఘం పేరూర్ రోడ్డు మైనర్ కెనాల్ వద్ద గురువారం స్వచ్ఛత ఈ సేవ - 2025 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘంలో ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చురుకైన భాగస్వామ్యం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ రహిత పట్టణం బలోపేతానికి అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ రాజకీయాలలో యువత ప్రధాన పాత్ర పోషించాలి




**కోదాడ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** ప్రగతిశీల యువజన సంఘం, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రారంభమయ్యాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ముందుగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్ జండాను ఆవిష్కరణ చేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అఖిల భారత రైతుకూలీ సంఘం, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి .చలపతిరావు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కోసం సామ్రాజ్యవాదుల మధ్య పోటీ పడుతున్నాయని అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలా ఇస్తుందన్నారు. రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నారు. గాజా నగరాన్ని స్మశానం చేశారన్నారు. సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనం భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారు. పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోయి. మరోపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రజల సంక్షోభంలో ఉన్నారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ దేశంలో యువతీ యువకులు పోరాడాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలన్నారు. భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్రను సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు బోధించారు. మార్క్స్ చూపిన మార్గమే ప్రపంచ విముక్తికి, పీడత దేశాల విముక్తికి మార్గం అన్నారు. మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధాన వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా ఈ దేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా వెలుగులో యువత అనేకమంది పోరాడి తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. దేశ చరిత్ర అంతా త్యాగాలమయమైందన్నారు. అనేకమంది వీరుల త్యాగాలతో నిర్మితమైన దేశ వ్యవస్థను నేడు పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులు, బహుళ జాతి సంస్థలు, భూస్వాములు కూటమిగా ఏర్పడి దళారీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలన కొనసాగిస్తున్నాయన్నారు. ఈ దళారీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలన్నారు.ప్రగతిశీల యువజన సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం ఒక బలమైన నిర్మాణ శక్తిగా ఎదగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యపై, గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై యువజన తిరుగుబాటులను నిర్మించాలన్నారు. ప్రగతిశీల యువజన సంఘం సమాజ మార్పులో క్రియాశీలకమైన పాత్ర పోషించుటకై సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేసుకుని గ్రామ గ్రామాన అన్ని జిల్లాలలో బిగిపిడికిలి జెండాను ఎగరవేయాలన్నారు. ప్రజా చైతన్య వేదిక నాయకులు రాయపూడి చిన్ని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల సత్యం, గొర్రెపాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ పండుగ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల..

**కనగల్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
మండలంలోని జీ ఎడవల్లి గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ పండుగ ఉత్సవాలను గురువారం మజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి మండపాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కనగల్, జి యడవల్లి, పిఏసిఎస్ చైర్మన్ లు వంగాల సహదేవరెడ్డి, దొటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీం పాషా, మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్, నాయకులు ఎర్ర మాద వెంకటరెడ్డి, కా రింగు జానయ్య గౌడ్, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, పులకరము మారయ్య, కర్నాటి జగత్, కానుగు భూపతి, బి భార్గవ్, గడ్డం శ్రవణ్, దే ప వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాసరెడ్డి, లింగస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**రామన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందాలనే ధ్యేయంతో పనిచేసిన మహనీయులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. దీన్ దయాల్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, సింగు శంకర్ రెడ్డి, బట్టి రమేష్, రేపాక లింగస్వామి, రాజయ్య, లింగస్వామి, నరసింహ, అశోక్,మహేష్, వీరేష్, వేణు, శంకర్, సింహాద్రి ,గణేష్, నాగరాజు, మల్లేష్, శివకుమార్, కిరణ్ ,మృత్యుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ నిర్వహణ

**కనగల్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
స్వచ్ఛభారత్ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వచ్ఛత ఐ సేవ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో కళాశాలలో పిచ్చి మొక్కలను తొలగించడం, తరగతి గదులను శుభ్రం చేయడం జరిగింది. అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్రతి ఒక్కరం పరిశుభ్రత పాటిస్తామని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో కే సుమలత, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## దసరా సందర్భంగా డిపిఎల్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**చింతలపాలెం (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో దసరా సందర్భంగా డిపిఎల్ అధ్యక్షులు దొంగల వీరబాబు ఆధ్వర్యంలో పదవ సీజన్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ డిపిఎల్ 10 వ సీజన్ క్రికెట్ పోటీల్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథి గా చింతలపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.సందీప్ రెడ్డిపాల్గొన్నారు.సందీప్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,దొండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి,మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పత్తిపాటి విజయ్,చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తిక్ యాదవ్,డిపిఎల్ క్రికెట్ అధ్యక్షులు దొంగల వీరబాబు యాదవ్, ఉపాధ్యక్షులు డేరెంగుల భాగ్యరాజు,గుజ్జుల వెంకట్ రెడ్డి, బడుగుల శ్రీనివాస్,కమిటీ సభ్యులు, క్రీడాకారులు,క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాల్ జీవితం జాతి సమైక్యతకు నిదర్శనం

### వీరెల్లి చంద్రశేఖర్

**కనగల్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం జాతి సమైక్యతకు నిదర్శనమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. దీన్ దయాల్ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరంవెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీరెల్లిచంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయన యొక్క జీవితం జాతీయవాదంతో మొదలై జాతీయ సమైక్యత, అఖండ భారత్, దేశ సమగ్రత కోసం ఏకాత్మ మనువాదం కోరుకున్న వ్యక్తిని ప్రభుత్వ ఫలాలు అట్టడుగు వర్గాల ప్రజలకు అందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించిన గొప్ప మేధావి, సంఘసంస్కర్త దీన్ దయాలని పేర్కొన్నారు. భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, అనేక సంవత్సరాలు అహర్నిశలు కృషి చసిన మహానుభావుడ ని ఆయన అడుగుజాడల్లోని ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులకరం బిక్షం, మండల పార్టీ అధ్యక్షులు పి బిక్షం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు దాసరి వెంకన్న, పంతంగి సైదులు గౌడ్, నీలకంఠ వెంకన్న, ఉపాధ్యక్షురాలు పాలకూరి సరిత, జిల్లా నాయకులు తిరందాసు కనకయ్య, పోలోజు బిక్షమాచారి, కట్ట శ్రీను, నీలకంఠం శంకర్, ముత్యాల మధు, మాధగోని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### 1వ డివిజన్ వినాయకనగర్ రైల్వే కాలనీ రోడ్ ప్రాంతంలో

# 120 కొత్త ఎలక్ట్రిక్ లైట్లు ఏర్పాటు

## మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం , సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గతవారం 1వ డివిజన్ పరిధిలోని వినాయకనగర్ రైల్వే కాలనీ రోడ్ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా అక్కడి ప్రజలు తమ సమస్యలను కమిషనర్ దుష్టికి తీసుకెళ్లారు. ఆ ప్రాంతంలో కొన్ని చోట్ల విద్యుత్ పోల్స్ లేకపోవడం, ఇప్పటికే ఉన్న విద్యుత్ పోల్స్‌కు లైట్లు లేకపోవడం వలన రాత్రి వేళల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నట్లు స్థానిక ప్రజలు తెలియజేశారు. ఈ సమస్యను అదే రోజు ఆ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో, తక్షణమే స్పందించారు. ప్రజల అవసరాన్ని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, ఒకటో డివిజన్ పరిధిలో లైట్లు లేని ప్రదేశాలను వెంటనే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల ప్రకారం, కేవలం కొన్ని రోజుల్లోనే ఆ ప్రాంతంలోని ప్రధాన రహదారులు, వీధులలో మొత్తం 120 కొత్త ఎలక్ట్రిక్ లైట్లు ఏర్పాటు పూర్తి చేశారు. దీనివల్ల రాత్రి వేళల్లో ఆ ప్రాంతంలో చీకట్లు తొలగి, స్థానికులకు భద్రతతో పాటు సౌకర్యం కలిగింది ప్రజలుకూడా హర్షం వ్యక్తం చేశారు"





# అధికర్మ సేవా కేంద్ర్రాలు ఏర్పాటు

## అధికర్మ సేవా కేంద్రం ప్రారంభించిన ఎంపీడీవో

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మూడు గ్రామాలలో అదికర్మ సేవ కేంద్రాలు ఎంపీడీవో జమలా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో అదేశానుసారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అధికార్మయోగి అభియాన్ కార్యక్రమముం ముఖ్యంగా ట్రైబల్ ఎరియాలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి సంక్షేమ పతకాల అవగహన లీడర్షిప్ క్వాల్టీస్ పెంపొందించడం అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ ప్రజలను చైతన్య పర్చడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఏలా లబ్ది పొందా లో తెలియజేశారు. అలాగే గ్రామ సేవ కవిటిలు బూర్గంపహాడ్ మండలంలో ఉప్పసాక, నకరిపేట, క్రిష్ణసాగర్ గ్రామాలను మొదటి దశలో ఎన్నుకొన్నారు. ఈ 3 గ్రామాలలో అధికర్మయోగి మండల నోడల్ అధికారి ఎంపీడీవో జములా రెడ్డి చేతులు మీదగా అది సేవ కేంద్రాలు ప్రారంభించి, గ్రామాలను సందర్శించారు. వారి గ్రామాలకు కావలిసిన అవసరాలను గుర్తించి, 2030 నాటికల్లా ఆదర్శవంతమైన గ్రామంగా ఏర్పాటు చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం టీఎస్ నాగరాజు, రాంబాబు, ఉప్పసాక, కృష్ణసాగర్, నకరిపేట కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గుడిమల్కాపురంలో అగ్న్యాస్త్రం బయోపెస్టిసైడ్ ప్రదర్శన

**చింతలపాలెం (జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం గూడిమల్కాపురం గ్రామంలో ఆంధ్రా లోయోలా కాలేజీ విద్యార్థులు మరియు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అగ్న్యాస్త్రం అనే సేంద్రీయ కీటకనాశిని తయారీపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సుమారు 20 మంది రైతులు పాల్గొన్నారు. అగ్న్యాస్త్రం తయారీలో గోమూత్రం,వేప పేస్ట్, మిరపకాయ పేస్ట్,వెల్లుల్లి పేస్ట్ వంటివి ఉపయోగించడం జరిగింది,మట్టికుండలో ఈ పదార్థాలను కలిపి,ఐదు సార్లు ఉప్పొంగే వరకు ఉంచి,అనంతరం 30 నిమిషాల పాటు మరిగించడం ద్వారా ఈ ద్రావణం సిద్ధమైంది. చివరగా మొత్తం 4 లీటర్ల అగ్న్యాస్త్రం తయారయిందని నిర్వాహకులు తెలిపారు. వాడుక విధానం ఒక ఎకరానికి నీరు 1 లీటరుకు 15%-%20 మిల్లీ లీటర్ల అగ్న్యాస్త్రం కలిపి పిచికారీ చేయవచ్చు. ప్రయోజనాలు:వేరు వీవిల్, తెల్లదోమ, ఆఫిడ్స్,త్రిప్స్,జాసిడ్స్ వంటి కీటకాలను సమర్థంగా నివారిస్తుంది. సేంద్రీయ వ్యవసా యానికి తోడ్పడుతుంది .మొక్కలకు పోష కాన్ని అందిస్తుంది .పర్యావరణానికి మేలు చేస్తుంది. రసాయ నల వాడకం తగ్గిస్తుంది. అగ్న్యాస్త్రం వాడకంలో రైతులు మితిమీరిన మోతాదు వాడకూడదని,అలాగే పిచికారీ సమయంలో గ్లౌజులు,మాస్క్ ధరించాలి అని సూచించారు. పిచికారి చేసిన 7%-%10 రోజుల ముందు, తరువాత రసాయనాలు వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గురువ రెడ్డి,శ్రీను, కృష్ణరెడ్డి,రత్నరెడ్డి తదితరులు, అదేవిధంగా విద్యార్థులు ఎస్.శ్రీ స్వాతికా ,ఎస్.సాయి హర్షిత,ఎన్.జహ్నవి, ఎ.శ్రీలత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గుడిమల్కాపు రం ఇన్‌ఛార్జ్ నరేష్ (హార్టికల్చర్) మార్గదర్శక త్వం వహించారు.



### పూలే - అంబేద్కర్‌ల స్ఫూర్తితో సమ సమాజ నిర్మాణానికి

# కంకన బద్ధులు కావాలి

## బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్

**భువనగిరి, సెప్టెంబర్ 25(జనంసాక్షి)** మహనీయులు జ్యోతిరావు పూలే - బాబాసాహెబ్ అంబేద్కర్ ల స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి కంకనబద్ధులు కావాలని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. రేపటినుండి అయిదు రోజులపాటు మహారాష్ట్రలో జరిగే పూలే అంబేద్కర్ స్ఫూర్తి యాత్రకు భువనగిరి లోని పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు భానోతు భాస్కర్ నాయక్, దొడ్డి యాదగిరిలు బయలుదేరుతున్న సందర్భంగా వారికి కండువాలు వేసి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవితం, ఉద్యమ విషయాల పట్ల ప్రతీఒక్కరికి అవగాహన కలిగిఉండాలని, అందుబాటులో భాగంగానే స్ఫూర్తి యాత్రకు భువనగిరి నుండి మహారాష్ట్ర బయలుదేరుతున్న వారు పూలే, అంబేద్కర్ ల యొక్క జీవిత చరిత్ర లను తెలుసుకుని వారి ఉద్యమ స్ఫూర్తిని తిరిగి ఇక్కడి సమాజానికి తెలియ జేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ అందే సాయి మరియు ఉద్యోగ సంఘాల మిత్రులు పాల్గొన్నారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తి యాత్రలో పాల్గొనేందుకు భువనగిరి నుండి మహారాష్ట్ర బయలుదేరి వెళ్తున్న దొడ్డి యాదగిరి, భానోతు భాస్కర్ నాయక్ బయలుదేరే ముందు పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లో మహనీయులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కండువాలు వేసి అభినందలను తెలిపారు. ఈకార్య క్రమంలో ఎం ఆర్ పి ఎస్‌రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, సురుపంగ శివలింగం,సాయితో పాటుగా ఉద్యోగ మిత్రులు పాల్గొన్నారు.




# తహసీల్దార్ కార్యాలయానికి 30 వేల విద్యుత్ ఇన్వైటర్ అందజేత

**పాలకవీడు (జనంసాక్షి)** మండలంలో తహసీల్దార్ కార్యాలయానికి,30వేల రూపాయల విలువ చేసే విద్యుత్ ఇన్వైటర్ ను ,బొత్తల పాలెం గ్రామానికి చెందిన గజ్వేల్లి వెంకటేశ్వరరావు డొనేట్ చేశారు. స్వర్గీయ తన తల్లిదండ్రులు గజ్వేల్లి సైదయ్య, మట్టమ్మ ల జ్ఞాపకార్థం ఈ పరికరాన్ని అందించినట్లు తెలిపారు. తమ కార్యాలయ అవసరాన్ని గుర్తించి ఇన్వర్టర్ ను అందజేసిన దాతను తహసిల్దార్ కమలాకర్ తమ కార్యాలయాల సిబ్బంది సమక్షంలో స్వీకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది, సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్, సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

**నేరేడుచర్ల( జనంసాక్షి) :** బీజేపీ పార్టీ కార్యాలయం నేరేడుచర్ల నందు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ దీనదయాళ్ ఉపాధ్యాయ పండిట్ జీ భారతీయ,సమగ్ర మానవతావాద భావజాలం యొక్క ప్రతిపాదకుడు మరియు భారతీయ జనతా పార్టీ యొక్క పూర్వగామి అయిన



రాజకీయ పార్టీ భారతీయ జనసంఘ్ నాయకుడు అని, వీరి మార్గదర్శనంలో పార్టీని ముందుకు తీసుకెళ్తామని, సమ సమాజం కొరకు పోరాడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గున్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలం నాగయ్య, సీనియర్ నాయకులు ఉరిమళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరకు రాము, ఎంకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ నౌ ఏఐ సమ్మిట్‌కు యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం , సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ హైదరాబాద్లో నిర్వహించిన జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్ లో తమ కళాశాలకు చెందిన సి.యస్.ఈ. విద్యార్థినిలు పాల్గొన్నారని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 5 వేల మంది పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి కేవలం తమ కళాశాల విద్యార్థినిలుకు మాత్రమే ఆహ్వానం అందిందని గురువారం హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థినులు వివిధ యాక్టివిటీస్ లో పాల్గొని సంస్థ ప్రతినిధులతో మమేకమైనట్లు అంతేకాకుండా అమెరికాలోని క్యాలిఫోర్నియా సాంటాక్లారా కేంద్రంగా కలిగిన సర్వీస్ నౌ, ఆటోమేటెడ్ బిజినెస్ వర్క్ ఫ్లోల సృష్టి మరియు నిర్వహణ వ్యవహారాలతో పాటు ఐటి రంగ సర్వీసులను అందిస్తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. గురువారం నిర్వహించిన ఏఐ సమ్మిట్ ద్వారా ఒక రోజు హ్యాకథాన్, ఏఐ జాబ్ సర్చ్, ఏఐ ఏజంట్స్, రెజ్యుమే బిల్డింగ్, ఐటి రంగంపై ఏఐ ప్రభావం వంటి అనేక విషయాల పై సదస్సును నిర్వహించారని, వివిధ దేశాల నుండి, విప్రో,




కాగ్నిజెంట్, అసెంచర్ కంపెనీ ప్రతినిధులు, వక్తలు తమ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఏ ఐ వంటి అడ్వాన్స్ ప్రాజెక్ట్ పై సర్వీస్ నౌ ప్రతినిధుల ప్రెజెంటేషన్ తమ విద్యార్థుల ఆలోచనలను మార్చాయని, రానున్న రోజులలో సంస్థ చేపట్టనున్న ప్రాజెక్టులు ఆసక్తిని కలిగించాయని కళాశాల ప్రిన్సిపల్ డాఎఎ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి.యస్.ఎ.. సి.ఏ.డి. సర్టిఫికేట్లు పొందిన ఎందరో విద్యార్థులతో ముచ్చటించి తమ పరీక్షా విధానంపై మెళుకువలను విద్యార్థులకు సూచించారని తెలిపారు. అనంతరనం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో అక్టివిటీలతో పాటు హ్యాకథాన్ విజేతలను ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ నౌ సంస్థ నేషనల్ లీడ్ జి. భాస్కర్, సీనియర్ ప్రోగ్రామ్ స్పెషలిస్ట్ పి. జాషువా, ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ యమ్. రాహుల్, వివిధ దేశాల ప్రతినిధులు, కళాశాల టీ.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం బీఆర్ఎస్ సమావేశానికి హాజరైన ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులను సమయత్తం చేయడానికి గురువారం ఖమ్మంలో పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి హాజరై, క్యాడర్ కు దిశా నిర్దేశం చేసిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన..

**నేరేడుచర్ల (జనంసాక్షి)**
మండలంలో జానలదిన్నె గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, ఏపీఓ శేఖర్,గ్రామ కార్యదర్శి రమావత్ వరియాకుసుమ సోమిరెడ్డి,రామకృష్ణారెడ్డి, తాళ్ల రవీందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, నాగార్జున,లింగమల్లు,చిన్న వెంకటరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ భద్రాద్రి వారి సేవలకు కనిపిస్తున్న
# వృక్షాలే ప్రత్యక్ష నిదర్శనం

**జె. ఉపేందర్., స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్**

**భద్రాచలం సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- గ్రీన్ భద్రాద్రి వారి సేవలకు కనిపిస్తున్న వృక్షాలే ప్రత్యక్ష నిదర్శనమని సబ్ జైల్ సూపరింటెండెంట్ జె. ఉపేందర్ అన్నారు. భద్రాచలం పట్టణం లో సబ్ జైల్ వెలుపలి ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ జె. ఉపేందర్ విచ్చేసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారి కార్యక్రమాలు తాను గత నాలుగు సంవత్సరాలుగా చూస్తున్నానని, నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హరిత యజ్ఞం చేస్తున్నారన్నారు. గ్రీన్ భద్రాద్రి వారి సేవలు వెలకట్టలేనివని, మున్ముందు భద్రాచలం విచ్చేయు భక్తులకు, పట్టణ ప్రజలకు ఉపయోగకరమైన మరిన్ని కార్యక్రమాలు గ్రీన్ భద్రాద్రి వారు చేపట్టాలని, మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తిప్పన సిద్దులు మాస్టార్, పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, బిర్రు సుధాకర్, రామరాజు, దాసరి శేఖర్, స్పెషల్ సబ్ జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# గ్రాండ్ పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సమావేశానికి హాజరు కావాలి**

**కళాశాల ప్రిన్సిపాల్ సి.జగదీష్**

**రామన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రాండ్ పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించాలని కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి. జగదీష్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు మీటింగ్ కు సంబంధించిన కర పత్రం, ఆహ్వాన పత్రం విద్యార్థులకు అందజేశారు. కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తగు సూచనలు , సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూనా దేవి, పున్నారావు, మాలె వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, కిరణ్, నరసింహా రావు,అశోక్, శ్రీకాంత్, ఉపేందర్ రావు, జానయ్య, శ్రవణ్, పరశురాములు, నిర్మల, రాజేశ్వరి, ఉమారాణి, కరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచాలి

**అశ్వరావుపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**

**అశ్వరావుపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలోని అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు. ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కోడిపందాలు, పేకాట,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. గ్రేవ్ కేసుల్లో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా భాద్యతగా పనిచేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ కాబట్టి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజురెడ్డి,ఎస్సైలు యాయాతి రాజు,అఖిల,దమ్మపెట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



# స్వచ్ఛత ఈ - కార్యక్రమం ద్వారా పరిసరాలు పరిశుభ్రం

- వారానికి ఒకరోజు రోజుకు ఒక గంట పరిచేయాలి
- ఎవరి పని వారు సక్రమంగా చేస్తే పెండింగ్ పనులే ఉండవు





**మణుగూరు, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** ఆడుతు పాడుతు పనిచేస్తుంటే అలుపు సొలుపేమున్నది అందరు మొకటై చేయి కలిపితే ఎదురేమున్నది అన్న చందంగా అధికారులంతా ఆఫీస్ వదిలి ఆరుబయట పరిసరాలను పరిశుభ్రం చేయడానికి స్వచ్ఛత ఈ కార్యక్రమం ద్వారా ముందుకు వచ్చారు. గురువారం మణుగూరు తహసిల్దార్ కార్యాలయ సమీపంలో చీపురు పట్టుకుని తహసిల్దార్ కార్యాలయం మండల పరిషత్, మున్సిపాలిటి, మెప్మా కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ నుంచి పై అధికారి వరకు అందరి భాగస్వామ్యంతో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరేష్ మాట్లాడుతూ... ఆఫీస్ కు వచ్చే ప్రతి ఉద్యోగి తన దినచర్యలో భాగంగా మన శరీరాన్ని శుభ్రం చేసుకుని అందంగా తయారై ఆఫీస్ కి వస్తాం కానీ మన పరిసరాలలో అపరిశుభ్రంగా ఉన్నా కూడా పట్టించుకోని పరిస్థితి ఎక్కువ కనిపిస్తుంది. ఎవరి పని వారు సక్రమంగా పనిచేస్తే ఏ ఇబ్బంది ఉండదు మనం చేయాల్సిన పని చేయకుండా సమయాన్ని వృధా చేస్తాం అలా కాలక్రమైనా మనం చేయాల్సిన పనులన్నీ (అధికారి చేసే పనైనా అటెండర్ చేసే పనైనా ) పెండింగ్ పడి మురికి కూపం లా తయారవుతుంది. ఇలా పేరుకుపోయిన చెత్తను వారానికి ఒక్కరోజు లేదా రోజుకొక గంట కేటాయించగలిగితే పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయనే ఉద్దేశంతో స్వచ్ఛత ఈ కార్యక్రమం ప్రారంభించారని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు ఆరోగ్యం తో పాటు ఆహ్లాదంగా ఉండాలని అధికారులకు మెడికల్ క్యాంపులో రక్త పరీక్షలు, పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛత ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మండలాల్లో ప్రతి సంవత్సరం 100 గంటలు అనగా ప్రతి వారం రెండు గంటలు స్వచ్ఛందంగా పనిచేయటానికి కేటాయిస్తామని తద్వారా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నేను కట్టుబడి ఉంటానని, సమయం కేటాయిస్తానని అందరూ కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ టి. ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, డిటి రామారావు, ఆర్ ఐ గోపి, సీనియర్ అసిస్టెంట్ కుంజా నరసింహారావు, శ్యాం కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్, విజయ్ ఏన్విరాన్మెంట్ ఇంజనీర్, మండల పరిషత్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో
# పిచ్చి మొక్కల తొలగింపు

**టేకులపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** స్వచ్ఛత ఈ సేవ 2025, కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఇందిరా క్రాంతి పథకం సిబ్బందితో ఎంపీడీవో బైరు మల్లేశ్వరి ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించారు. శుక్రవారం స్వచ్ఛత ఈ సేవ 2025 లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శ్రమదానం కార్యక్రమంను నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు.ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యలయములు విధిగా శుభ్రతతో ఉంచుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.ఈ శ్రమదానం కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. మండల పంచాయతీ అధికారి జే యల్ గణేష్ గాంధీ, కార్యాలయం పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపీఓ శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శి ప్రశాంత్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు,మేట్ లు, వనసేవకులు, వాచర్ లు, పంచాయతీ సిబ్బంది, ఐకెపి సీసీ లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులతో
# ఆత్మీయ సమ్మేళనం

**టేకులపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నేడు (శనివారం) ప్రభుత్వ కళాశాలలలో అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. అందులో భాగంగా టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఆత్మీయ సమ్మేళనానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరుకావాలని కోరుతూ అధ్యాపక బృందం పేరెంట్స్ కు సమాచారం అందించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రగతి నివేదికను వివరిస్తారు. అదేవిధంగా విద్యార్థుల, కళాశాల పురోభివృద్ధి కోసం సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కళాశాల అధ్యాపక బృందం కోరుతున్నారు. ఈ సమ్మేళనానికి పేరెంట్స్ తప్పకుండా హాజరుకావాలని కోరారు.





## హిందువుల ఐక్యతను చాటిచెప్పిన
## పండిట్ దీం దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుక..

**నివాళులు అర్పించి మొక్కలు నాటిన బిజెపి నాయకులు..**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- హిందువుల ఐక్యతను చాటిచెప్పిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినోత్సవం పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టినగర్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బానోత్ వెంకట్ ఆధ్వర్యంలో పూర్వ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏకాత్మతా మానవత వాదం అను ఆశయంతో హిందువుల ఐక్యతను చాటిచెప్పిన పండిట్ దీం దయాల్ ఉపాధ్యాయ కి గురువారం ఘన నివాళులు అర్పించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు భూక్యా సీతారామ్ నాయక్, కొట్టె శ్రీను, భూక్య వినోద్, భూక్యా రాజ, బానోత్ నాగేష్, బానోత్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పరిధిలోని ఉన్న
# హాస్టల్ వర్కర్ల జీతాలు చెల్లించాలి

**పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్**

**టేకులపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** పాఠశాలలు, గిరిజన సంక్షేమ హాస్టల్స్, పోస్టుమెట్రిక్ హాస్టల్స్, మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ వర్కర్స్, కాంట్రాక్ట్ వర్కర్స్ సెప్టెంబర్ 12 నుంచి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని కోరుతూ నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ నిరవధిక సమ్మె నేటికి 13వ రోజు చేరుకుంది. వర్కర్స్ వారి డిమాండ్ల కోసం సమ్మె చేయడం వల్ల హాస్టల్ విద్యార్థులు చదువు కొనసాగించలేక ఇంటికి పరిమితం కావలసిన పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మె వల్ల హాస్టల్ నిర్వహణ ఆగిపోవడంతో విద్యార్థులకు భోజనం అందక పస్తులు ఉండవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు ఇంటి బాట పడుతున్నారు. డైలీ వేజ్ వర్కర్స్ కు 6 నెలల నుండి, ఔట్సోర్సింగ్ వర్కర్కు 10 నెలల నుండి జీతాలు చెల్లించని కారణంగా ఐటీడీఏ పరిధిలోని హాస్టల్లో పనిచేసే ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్, డైలీ వేజ్ వర్కర్లు సమ్మెబాట పట్టారు. దీనివల్ల హాస్టల్ నిర్వహణ నిలిచిపోయింది. విద్యార్థులకు ఆహారం అందుక ఒక్కొక్కరుగా ఇంటిదారి పట్టారు. సెప్టెంబర్ 21 నుండి పాఠశాలకు, కళాశాలలకు 28 ప్రభుత్వం సెలవులు ప్రకటించారు. సెలవులకు వారం ముందస్తుగానే వర్కర్స్ సమ్మె వల్ల విద్యార్థులు ఇంటిదారి పట్టారు. దీంతో ఏజెన్సీలోని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న వర్కర్స్ డిమాండ్ పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ డిమాండ్ చేశారు.



# శ్రీ ఆదర్శలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చింతకాని , సెప్టెంబర్ 25 (జనం సాక్షి)** చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయనీలు బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన అండర్ టన్నెల్ తొలగించి ఆర్సిసి కల్వర్టును నిర్మించాలి

## సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్



ఖమ్మం, (జనం సాక్షి): ఖమ్మం కార్పొరేషన్ ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న 12వ డివిజన్లో వి ఆర్ కే సిల్క్స్ వెనుక భాగంలో ఎన్ఎస్పి మేజర్ కెనాల్ పై ఉన్న అండర్ టన్నెల్ శిథిలావస్థకు చేరి డ్రైనేజీ వ్యవస్థ స్తంభించుకోవడం వలన స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ అండర్ టన్నెల్ ను తొలగించి నూతనంగా ఆర్ సి సి కల్వర్టును నిర్మించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం 12వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా ప్రధానంగా ఈ డ్రైనేజీ వ్యవస్థ తో పాటు మూడు రోడ్లను కలుపుతూ ఒక 150 మీటర్లు సిసి రోడ్డు నిర్మిస్తే వైరా రోడ్డుకి చేరుకోవడానికి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యం అంతగా ఉంటుందని వెంటనే ఆర్ సి సి కల్వర్టు నిర్మించి దానిపై సీసీ రోడ్డు నిర్మాణాన్ని కూడా చేపట్టాలని వారు అధికారులను కోరారు. ఈ ప్రాంతంలో ప్రైవేట్ స్కూల్స్ ఉండటం వల్ల విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో సౌకర్యంతంగా కూడా ఉంటుంది అని వారు అన్నారు. 13వ డివిజన్లో ఉన్న డ్రైనేజీ నీరు మొత్తం కూడా ఇక్కడ ఉన్న అండర్ టన్నల్ లోకి ప్రవేశిస్తుందని ఇక్కడ కల్వర్టు నిర్మించడం వల్ల 13వ డివిజన్ ప్రజలకు కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఇక్కడ కల్వర్టు నిర్మించడం వల్ల మూడు రోడ్లకు కూడా లింకు ఏర్పడి అటు మమత రోడ్డుకు ఇటు వైరా రోడ్డుకు చేరుకోవడానికి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందనివెంటనే ఈ సమస్యపై అధికారులు స్పందించి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి రమ్య, పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, జట్ల ఆనందరావు, గాలి అంజయ్య, తోట నాగరాజు, మాచర్ల గోపాల్, కోరిన్ని వెంకటేశ్వరరావు, నల్లమల సత్యనారాయణ, రాటకొండ పున్నయ్య, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.

### అన్నదానం ప్రారంభించిన

# తుమ్మల యుగంధర్



ఖమ్మం, (జనంసాక్షి): స్థానిక 42వా డివిజన్ నిజాంపేట్ రాతి దర్వాజ్ వద్ద దుర్గా దేవి నవరాత్రులలో భాగంగా మైసమ్మ త్రి శక్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామత మండపం వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమన్నీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, సామద్,రాంబాబు, రమేష్ షోకత్,రెహమాన్, నసీమ, పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

### చలో భద్రాచలం బహిరంగ సభను

# విజయవంతం చేయండి

## గోడ పత్రాలు ఆవిష్కరించిన ఆదివాసీ నాయకులు..

దమ్మపేట సెప్టెంబర్ 25 (జనం సాక్షి): ఈనెల 28వ తారీఖున భద్రాచలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గూడెం నుంచి ఆదివాసీలు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని,అందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు నివేదిక అందించాలని,కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు మా పోరాటం ఆగదని ఈ బహిరంగ సభకు మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు వస్తున్నారని తెలిపారు.కావున రాష్ట్రవ్యాప్తంగా గ్రామాన ఆదివాసీలు తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు తెల్లం రామారావు దొర, బండారు సూర్యనారాయణ, కుంజా చిన్న బాబు, గడ్డం వెంకటేష్,కుర్సం చిన్న రాజు,బండారు పుల్లారావు, కూరం శీను,మొడియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత

## సెప్టెంబర్ 25, 2025న, 81 బెటాలియన్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయం, ఎస్.ఎన్. పురం (థానా చెర్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) స్వచ్ఛతా హీ సేవా అభియాన్ శుభ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది..

చర్ల జనంసాక్షి : ఈ సందర్భంగా, కేరళ-కర్ణాటక సెక్టార్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, డాక్టర్ విపుల్ కుమార్, ఐపీఎస్ మరియు 81 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ శ్రీ ముఖేష్ కుమార్ సింగ్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. ఉదయం 0800 గంటలకు ఈ కార్యక్రమం జెండా ఊపి ప్రారంభించారు. దీని తర్వాత అన్ని అధికారులు, జవాన్లు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక పౌరులు స్వచ్ఛతా హీ సేవా అభియాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ విపుల్ కుమార్, ఐపీఎస్ దళ అధికారులు, జవాన్లు మరియు స్థానిక పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ప్రభుత్వం లేదా ఏదైనా సంస్థ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి విధి అని అన్నారు. తమ ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా సహకరించాలని ఆయన దళం మరియు పౌరులకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే స్వచ్ఛతా కార్యక్రమం లక్ష్యం కేవలం పరిశుభ్రత మాత్రమే కాదు, సమాజంలో సమగ్రత, పరస్పర సామరస్యం మరియు సహకార స్ఫూర్తిని బలోపేతం చేయడం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హాజరైన అధికారులు మరియు సైనికులు తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని శుభ్రంగా ఉంచడంలో ఎల్లప్పుడూ సహకరిస్తామని ప్రమాణం చేశారు. ఈ ప్రచారం సందర్భంగా, ప్రధాన కార్యాలయ ప్రాంగణం, నివాస ప్రాంతం, చుట్టుపక్కల రోడ్లు మరియు ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. శ్రీ రాజేష్ దోగ్రా (డిప్యూటీ కమాండెంట్), ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ నరేంద్ర కుమార్ యాదవ్ మరియు అన్ని సబార్డినేట్ రాజ్ వర్మ SHO ásA¢, Dr nagesh PHC SN Puram గ్రామ పంచాయతీ అధికారి K. ప్రియదర్శిని S N Puram ,గ్రామ పంచాయతీ అధికారి ఈ శ్రీరామ్ మూర్తి కలివేరు,గ్రామ పంచాయతీ అధికారి R శోభ రాణి R కొత్తగూడెం మరియు గ్రామ పౌరుల , పెద్దలు , పత్రికా మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనితో పాటు, స్థానిక పౌరులు, ఈ ప్రచారంలో పాల్గొన్నారు. విద్యార్థులు పరిశుభ్రత ఆధారంగా నినాదాలు మరియు పోస్టర్లను ప్రదర్శించారు, ఇది ప్రజలను ప్రేరేపించింది. పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరాయంగా అమలు చేయాల్సిన తీర్మానం అనే సందేశాన్ని అందించడానికి పాల్గొన్న వారందరూ కలిసి వచ్చారు. కార్యక్రమం ముగింపులో, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరియు కమాండెంట్ పాల్గొన్న వారందరినీ ప్రోత్సహించారు మరియు వారి సహకారాన్ని అభినందించారు. ఈ ప్రచారం ద్వారా స్థానిక పౌరులు మరియు బలగాల సిబ్బంది మధ్య పరస్పర సహకారం మరియు సమాజ సంబంధాలు కూడా బలోపేతం అయ్యాయి.




# రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నీళ్లు నిలుస్తున్నా పట్టించుకోరా



చంద్రుగొండ, సెప్టెంబర్ 25(జనంసాక్షి): నిత్యం రద్దీగా ఉండే రోడ్డు వాహనాలు వెళుతూ ప్రమాదాలు గురవుతున్న చిన్నపాటి వర్షానికి చంద్రుగొండ జూలూరు పాడు రహదారి రైల్వే బ్రిడ్జి వద్ద నీళ్లు నిలిచి ఇబ్బందులకు గురవుతున్న విషయం అధికారులకు పట్టదా అని అశ్వారావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వగ్గెల పూజ ప్రశ్నించారు. గురువారం బ్రిడ్జి వద్ద నీళ్లు నిలిచిన ప్రాంతాన్ని చూపుతూ నిత్యం ప్రమాదాలకు అనువుగా ఉన్నటువంటి రహదారిని పట్టించుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యమని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఇటీవల రాయికంపాడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వంద్రుమట్ల సత్యం కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సత్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్ష్ ఆధ్వర్యంలో శ్రమదానం



చంద్రుగొండ, సెప్టెంబర్ 25( జనం సాక్షి ): అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్ష్ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. గంటసేపు జరిగిన ఏక్ దిన్ ఏక్ గంట ఏక సాథ్ నినాదంతో గంటపాటు నిర్వహించి గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు రోడ్డుకి అడ్డుగా ఉన్న మండలం తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోహిత్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నాయకులు మల్లం కృష్ణయ్య అంగన్వాడీ టీచర్స్, మహిళలు,పెద్దలు పాల్గొన్నారు.

# కనీస వసతులు కరువైన గుర్రంపోడు భారత్ పెట్రోల్ బంక్

- నిబంధనలను గాలికి వదిలేసిన పెట్రోల్ బంక్ యాజమాన్యం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం





**గుర్రంపోడు సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ లో కనీస వసతులు కరువయ్యాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండవలసిన మౌలిక వసతులు పెట్రోలు బంకులో లేక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. భారత్ పెట్రోల్ బంక్ లో త్రాగునీటి సదుపాయం లేదు తాగునీటి సదుపాయం కోసం ఏర్పాటుచేసిన చిన్నపాటి ఫ్రిడ్జ్ కూడా పనిచేయడం లేదు. పురుషులకు మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయవలసి ఉండగా ఒకే గదిలో రెండిటిని చూపిస్తున్నారు అవి కూడా సరిగా లేవు. వాహనదారులకు గాలి మిషన్ ఉన్న అది పనిచేయడం లేదు. మరియు పెట్రోల్ బంక్ లో కచ్చితంగా ఉండవలసిన ఫైర్ సేఫ్టీ కూడా లేకుండా నిబంధనలను గాలికి వదిలేసిన యాజమాన్యం తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి గుర్రంపోడు మండల కేంద్రంలోని భారత్ పెట్రోలు బంకులో కనీస వసతులు ఉండేవిధంగా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

# పారదర్శకంగా వైన్ షాపుల రిజర్వేషన్ల కేటాయింపు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిపీకేషన్ రిజర్వేషన్ కేటాయింపులు పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లో సూర్యాపేట జిల్లాలో ఉన్న 93 వైన్ షాప్ లకు సంబందించిన రిజర్వేషన్ కేటాయింపులకై నేడు జారీ చేయనున్న నోటిఫికేషన్ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అబ్కారీ అధికారి లక్ష్మానాయక్, ఎస్టీ వెల్ఫేర్ అధికారి శంకర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహారావుతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్టీలకు 3 షాపులు, ఎస్సీలకు 10 షాపులు,గౌడ్స్ కు 27 షాపులు, మిగిలిన 53 షాపులు ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరికి కేటాయించినట్లు తెలిపారు.93 నెంబర్లు బాక్స్ లో వేసి లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగిందని తెలిపారు.రిజర్వేషన్ల ప్రకారం షాపుల నెంబర్లు లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు తెలిపారు.షాపుల కేటాయింపు ప్రక్రియ మొత్తం వీడియో రికార్డింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అబ్కారీ సిఐలు మల్లయ్య, నాగార్జున రెడ్డి, శంకర్, రజిత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే చోటే గృహసముదాయాలు ఉండటం ఉపయోగకరం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పని చేసే చోటనే ఉద్యోగులకు గృహ సముదాయాలు ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఆవరణలో 8 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,డిఆర్వో, జిల్లా అధికారుల నివాస భవనాలను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. గురువారం రోజున ఆయన పోచంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను పరిశీలించారు. 22ఏ రిజిస్టర్, ఎస్ఆర్ఓ ఓటర్ మాపింగ్ వంటి రికార్డులను తనిఖీ చేసి, కార్యాలయ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుకు అధిక దిగుబడే తమ లక్ష్యం




**చింతలపాలెం (జనంసాక్షి)** ప్రతి గ్రామానికి న్యాయమైన విత్తనం ప్రతి రైతుకు అధిక దిగుబడి తమ లక్ష్యం అని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని దొండపాడు గ్రామములో స్థానిక రైతు పొలాలను ఆయన పరిశీ లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జులై మాసములో మండలంలోని 30 మంది రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం,రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యములో బీపీటీ 5204, ఎంజిజి 385 పెసర రకం విత్తనాలను ఉచితంగా పంపిణి చేయటం జరిగింది అన్నారు.తాము పంపిణి చేసిన కొత్త రకాల విత్తనాలను సాగు చేస్తున్న రైతులు పంటలు ఏ విధముగా ఉన్నాయో క్షేత్ర స్థాయిలో సందర్శించి నేడు ఆయా గ్రామంలోని రైతుల పంట పొలాలని పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కొత్త రకాల పంటలు ఎదుగుదల,పిలక శాతం, పురుగులు, తెగుళ్లకు తట్టుకునే లక్షణాలు ఆయన ప్రత్యేకంగా పరిలిశించి రైతులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి శశాంక్,విస్తరణ అధికారిని దుర్గ భవాని,రైతులు పుల్లరెడ్డి,కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న సిఐ

**రామన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** దసరా శరన్నవరాత్రులలో భాగంగా నాలుగో రోజు గురువారం దుర్గామాత శ్రీ కాత్యాయని దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. మండల కేంద్రంలోని గౌడ్స్ వాడలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మాంద్ర నరేష్ నవ్య దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటి సభ్యులు జెల్ల వెంకటేష్, జాల అమరేందర్ రెడ్డి, బందారపు సాయి, చెరుకు ఉపేందర్, కోనూరు స్వామి, వర్కల నితిన్, అబ్దుల్ ఆరిఫ్, తాటిపాముల సాయికుమార్, చెరుకు శివకుమార్, మోటే మహేష్, బొల్లెద్దు వంశీ, రాపోలు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.